

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 30 డిసెంబర్ 2023 పేజీలు : 04


# అంగన్‌వాడీల పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం..!

- జగన్ దైవాంస సంభూతుడు, మానవాతీతుడని అనుకుంటున్నాడు
- నాడు ప్రజల్లోకి వచ్చిన జగన్ వేరు..నేడు అధికారంలోవున్న జగన్ వేరు
- నాడు ముద్దులు పెట్టాడని ఆదరిస్తే నేడు గుద్దులు గుద్దుతున్నాడు
- ఉరవకొండ ఎమ్మెల్యే, ప్రజా పద్దుల కమిటీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
- అంగన్‌వాడీ నిరవధిక సమ్మె శిబిరం సందర్శించి సంపూర్ణ మద్దతు
- అంగన్‌వాడీల సమస్యలపట్ల టీడీపీ స్పష్టమైన విధానం ప్రకటిస్తుందని వెల్లడి


ఉరవకొండలో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
న్యాయమైన డిమాండ్ల సాధనకు రాక్షస, నిరకుంశ ప్రభుత్వంపై ఝాన్సీ లక్ష్మీబాయిను ఆదర్శంగా తీసుకొని అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అన్నారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం గత 19 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే పట్టణంలోని అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి సీఐటీయూ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమ్మె శిబిరంలో మాట్లాడుతూ అంగన్‌వాడీల పట్ల గతంలో ఏ ప్రభుత్వమూ ఇంత దుర్మార్గంగా వ్యవహరించలేదన్నారు. సీయం జగన్ తాను దైవాంస సంభూతుడని, మానవాతీతుడని అనుకొంటూ నేను ఎవ్వరిమాట వినను తాను చెప్పిందే అందరూ వినాలని నియంతలా మారాడని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా నాడు ప్రజల్లోకి వచ్చిన జగన్ వేరు..నేడు అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ వేరని ఆయన పాలనను బట్టి స్పష్టమౌతోందన్నారు. నాడు ముద్దులు పెట్టి నేడు గుద్దులు గుద్దుతున్నాడని విమర్శించారు. జగన్ తన ప్రైవేటు సైన్యమైన పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయాలని చూసినా అంగన్‌వాడీలు మంచి పోరాట పటిమ కనబరుస్తూ రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారన్నారు. అంగన్‌వాడీల పోరాటంలో నిజాయితీ ఉందన్న ఎమ్మెల్యే అందుకే అంగన్‌వాడీల స్థానంలో సచివాలయ ఉద్యోగులు వెళితే ప్రజలు తిరబడ్డారని ఇది అంగన్‌వాడీలపట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు.

**చంద్రబాబు 6 వేల రూపాయల వరకు జీతాలు పెంచారు :**
తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు అంగన్‌వాడీల 4 వేల నుండి 6వేల మిగతా 4 లో...


సమ్మె శిబిరంలో అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

## కరోనాతో విదేశీభక్తుడు మృతి!

**పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కరోనా ఓ విదేశీ భక్తుడు మృతి చెందినట్లు తెలుస్తున్నది. యుకె దేశానికి చెం దిన భాస్కర్ జ్యూసీ(79) గత వారం రోజులు క్రితం శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు చికిత్స నిమిత్తం చేరగా, అతనిని పరీక్షించిన ఆసుపత్రి వైద్యులు కరో నా లక్షణాలు ఉన్నట్లు గుర్తించ డం జరిగిందని తెలుస్తున్నది. ఆ విదేశీ భక్తులు సత్యసాయి బాబా మహా సమాధి దర్శనార్థం ఇక్కడకు వచ్చారని, మృతునికి భార్య పిల్లలు ఉన్నట్లు సమాచారం.

## మీ మేనిఫెస్టో.. మా మేనిఫెస్టోపై
# బహిరంగ చర్చకు సిద్ధమా..

- టీడీపీకి సవాల్ విసిరిన డిప్యూటీ సీఎం అంజాద్ బాషా
- అభివృద్ధిని కాంక్షిస్తున్నది సీఎం జగనే.. : మాజీ మంత్రి పేర్ని నాని
- అణగారిన వర్గాలకు పెద్దపీట వేస్తున్న ఘనత సీఎం జగన్‌దే.. !
- దొంగల ముఠా ఒకటవుతోంది : మంత్రి ఉషాశ్రీ చరణ్
- జగనన్నతోనే సామాజిక న్యాయం : ఎంపి తలారి రంగయ్య
- సామాజిక సాధికార బస్సు యాత్రలో హోరెత్తిన సామాజిక నినాదం


సమావేశంలో మాట్లాడుతున్న పేర్ని నాని

**అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
2014 ఎన్నికల సమయంలో టిడిపి ఇచ్చిన మేనిఫెస్టో అమలు తీరు, 2019 ఎన్నికల సమయంలో వైసీపీ ఇచ్చిన మేనిఫెస్టో అమలు తీరుపై టిడిపి నేతలు బహి రంగ చర్చకు సిద్ధమా అని రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా సవాల్ విసిరారు. సామాజిక సాధికార బస్సు యాత్ర అనంతపురం నగరంలో శుక్రవారం నిర్వహి ంచారు. నగరంలోని జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బస్సు యాత్రను ప్రారంభించారు. అనంతరం బస్సు యాత్ర నగరంలోని సప్తగిరి సర్కిల్, ఓల్డ్ టౌన్ మీదుగా పాతూరు చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వరకు బస్సు యాత్రను కొనసాగించారు. పెద్ద ఎత్తున బైక్‌ర్యాలీలు అడుగడుగునా మహిళల పూల నీరాజనుల మధ్య దాదాపు బహిరంగ ప్రాంగణానికి బస్సు యాత్ర చేరుకునేందుకు గంట సమయంపైగా పట్టింది. సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన వేలాది మందిగా తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, నగర ప్రజల మధ్య నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి పేర్ని నానిలు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమి చైర్మన్ నదీం అహ్మద్, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బి.సి.రమేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మిగతా 4 లో...


సభకు హాజరైన జన సందోహం

# జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు వరం

## - ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, విద్యాదీవెన చెక్కును అందిస్తున్న కలెక్టర్, జెడ్పిచైర్‌పర్సన్ గిరిజమ్మ,

**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బహిరంగసభ నుండి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్-2023 త్రైమాసికానికి సంబంధించి 8,09,039 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ 584 కోట్ల రూపాయలను బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న వీడియోకాన్ఫరెన్స్‌లో అనంతపురం కలెక్టర్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసి జోనల్ చైర్‌పర్సన్ మంజుల, డిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత, సిడబ్ల్యుఎస్ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస చైర్‌పర్సన్ ఉమాదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, డిటిడబ్ల్యుఒ అన్నాదొర, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, విదా ర్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యాదీవెన పథకం కింద జూలై, సెప్టెంబర్-2023 త్రైమాసికానికి సంబంధించి 34,373 మంది విద్యార్థులకు సంబంధించి 31,748 మంది తల్లులకు 24.23 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. ఇందులో ఎస్‌సి సంక్షేమం కింద 8,126 మంది విద్యార్థులు వుండగా, 7,317 మంది తల్లులకు సంబంధించి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో 5.96 కోట్లను జమ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్‌టి సంక్షేమం కింద 1,437 మంది విద్యార్థులు వుండగా 1,307 మంది తల్లులకు 93 లక్షల లబ్ది కలగడం జరిగిందన్నారు. బిసి సంక్షేమం కింద 15,943 మంది విద్యార్థులు వుండగా 14,910 మంది తల్లులకు 10.37 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. కాపు సంక్షేమం కింద 1,738 మంది విద్యార్థులు వుండగా 1,657 మంది తల్లులకు 1.31 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. ఈబిసి కింద 4,102 మంది విద్యార్థులు వుండగా 3,850 మంది తల్లులకు 3.68 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. ముస్లింమైనార్టీ కింద 2,945 మంది విద్యార్థులు వుండగా 2,762 మంది తల్లులకు 1.94 కోట్ల లబ్ది కలగడం జరిగిందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కింద 82 మంది విద్యార్థులు వుండగా 75 మంది తల్లులకు 0.05 లక్షల లబ్ది కలగడం జరిగిందని తెలిపారు. జగనన్న విద్యాదీవెన పథకం కింద పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించడం మిగతా 4 లో...

# కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు త్వరితగతిన చేరుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు


బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
బ్యాంకర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన చేరుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శుక్రవారం సాయంత్రం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన జిల్లా స్థాయి రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకర్లతో పరిశ్రమలు, వ్యవసాయం, డిఆర్‌డిఎ మెప్మా, తదితర శాఖలు సమన్వయం చేసుకొని కేటాయించిన లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి విరివిగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జగనన్న తోడు, జన సురక్ష, ప్రధానమంత్రి కిసాన్‌సమ్మాన్ నిధి, సిసిఆర్‌సిలోను, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల ప్రజలకు స్టాండప్ ఇండియా పథకం క్రింద విరివిగా రుణాలు మంజూరు చేయాలని, మార్చి 31, 2024 నాటికి రుణాల ప్రక్రియ కార్యక్రమం చేపట్టాలన్నారు. అణగారిప్రజలకు ఎక్కడైతే రుణాలు ఇవ్వలేదు?ఏ కారణం చేత బ్యాంకులు రుణాలను తిరస్కరిం చారు తదితర వివరాల నివేదిక తనకు అందజే యాలని జిల్లా కలెక్టర్ లీడ్ బ్యాంక్‌మేనేజర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్లను వివిధ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో వేయడం జరిగిందని, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయుచున్నద న్నారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 100శాతం రుణాలు అందజేసే విధంగా ఎంఎస్‌ఎంఈ పథకంపై రునాలు అందజేయాలని బ్యాంక్ మేనేజర్లను ఆదేశించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ క్రింద భారత ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో మిగతా 4 లో...


హాజరైన బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం చేకూరుతుంది

- అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి - ఘనంగా ముగిసిన స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్ - ఓవరాల్ ఛాంపియన్‌గా ఎఆర్ పోలీస్ జట్టు




విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఐజి, ఎస్‌పిలు

**పుట్టపర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**
ప్రతి రోజూ విధుల్లో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రాణాలు ఫణంగా పెట్టి పోలీసులు పని చేస్తుంటారని, అటువంటి పోలీసులకు ఇలాంటి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం చేకూరుతుందని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నూతనంగా ఏర్పడి శ్రీసత్యసాయి జిల్లాలో మొట్టమొదటి సారిగా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని సబ్ డివిజన్‌లోని పోలీసు క్రీడాకారుల వార్షిక క్రీడా పోటీలను గత వారం రోజులుగా స్థానిక పరేడ్ మైదానంలో నిర్వహించారు. శుక్రవారం ఈ క్రీడా పోటీలు ముగియడంతో బహుమతులు ప్రధాన కార్యక్రమానికి అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ, పోలీసులు విధుల్లో నిత్యం ఒత్తిడికి గురౌతుంటారని, క్రీడలు, వ్యాయం వల్ల ప్రతి ఒక్కరికీ ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఇదొక మంచి పరిణామమని, గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మిగతా 4 లో...

# మంత్రి పర్యటనను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న నాయకులు వేణురెడ్డి

**హిందూపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
జనవరి నెలలో నియోజకవర్గంలో పంచాయతీల వారిగా పార్టీ సమీక్ష నిర్వహించేందుకు వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేస్తున్నందున పర్యటన విజయవంతం చేయాలని పరిశీలకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గం ఇన్‌చార్జ్ పార్టీ కార్యాలయంలో నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి తరుపున వచ్చిన ఆరుగురు పరిశీలకులు రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, కొండవీటి నాగభూషణం, అశోక్‌కుమార్, ఎంబి కుమార్, కృష్ణమూర్తి, జింక చలపతి, మంత్రి పిఎ చంద్రహాస్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మాజీ సమన వ్యయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పరిశీలకులు మాట్లాడుతూ వరుసగా హిందూపురం రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో రెండు రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు మంత్రి పర్యటిస్తారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు రాము, నారాయణస్వామి, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# అనంత నాయకత్వంలో హోరెత్తిన సామాజిక నినాదం





**అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త**
అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో సామాజిక న్యాయ నినాదం హహోరెత్తింది. సామాజిక సాధికార బస్సు యాత్రకు నగర ప్రజలు అడుగడుగునా ఆప్యాయతను అనురాగాన్ని చూపించారు. బిసిసెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి.రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ పూలమాలను బస్సు పై ఉన్న నేతలకు వేసి సత్కరించారు. వైసీపీ యువనేత అనంత లికిత్‌రెడ్డి కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వందలాది మంది యువత బైక్ ర్యాలీ ద్వారా బస్సు యాత్ర ముందు అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సభా ప్రాంగనం వరకు కేరింతలు, డిజెల మధ్య కొనసాగించారు. మహిళలు అడుగడుగునా పూలు జల్లుతూ తమ అనంత ఆప్యాయతను చాటుకున్నారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో జగన్ పాటలకు డ్యాన్సులు చేశారు. వేలాది మందితో సభా ప్రాంగణం కిక్కిర్సడంతో గ్రాండ్ సక్సెస్‌గా అనంత నాయకత్వంలో సామాజిక సాధికార బస్సు యాత్ర కొనసాగింది.



02ATP27_02ATP27.qxd 29-12-2023 PM 11:00 Page 1



## గుట్టుగా ప్రజాభిప్రాయ సేకరణ

డి.హిరేహాళ్ డిసెంబరు 29 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న కాలుష్య నివారణ కార్యకర్త బి.వి.రెడ్డి

ప్రజలకు, రైతులకు సమాచారం అందించ కుండ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన క్వారీ యాజమాన్యం అందుకు వంతు పాడిన ఆయా శాఖల అధికారులు మమా అనిపించారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం డి.హిరేహాళ్ మండలం లింగమనహళ్ళి గ్రామంలో బి.ముస్తాక్‌హుసేన్ బిల్డింగ్ స్టోన్ అండ్ రోడ్ మెటీరియల్ యాజమాన్యం ఆర్డీఓ రాణిసుష్మిత ఆధ్వర్యంలో కాలుష్య నివారణపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రభుత్వం ఈ సంస్థకు లింగమనహళ్ళి సర్వే నెంబరు 1.1లో 3.240 హెక్టార్ల క్వారీని కేటయించింది. యాజమాన్యం పనులు ప్రారంభించేందుకు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అనంతపురం శాఖ వారి ఆదేశంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ విషయం గ్రామ ప్రజలు, క్వారీ సమీప రైతులకు సమాచారం ఇవ్వకుండ నియంత్రణ మండలి ఇంజనీరు కిషోర్‌రెడ్డి, ఆర్డీఓల చేత సమావేశం నిర్వహించి సమావేశం ముగించారు. ప్రజలు, రైతులు క్వారీ నిర్వహణను వెతిరేకించినప్పటికి వారి అభిప్రాయాలను బేఖాతారుచేసి సమావేశం నిర్వహించారు. ప్రజలు, అఅన్నదాతల సలహాలు, సూచనలు, బాదలను ఆలకించాల్సిన అధికారులు క్వారీ యాజమాన్యానికే సకరించడం అన్యాయమని బాధితులు వాపోయారు. గ్రామ ప్రజలు, రైతుల సమస్యలు, కోరికలు పరిష్కరింస్తే క్వారీ పనులు ప్రారంభంకు అనుమతులిస్తామని అధికారులు క్వారీ యాజమాన్యంకు సూచించడం శోచనీయమని బాధితులు వాపోయారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ సామాజిక కార్యకర్త బి.వి.రెడ్డి, డి.టి.బసవకుమార్, విఆర్ఓ జైపాల్ పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సభ్యునిగా సి.హనుమంతరాయుడు ఎన్నిక

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

విజయవాడలో బుధవారం జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సామావేశంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నన్ను ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమంతరాయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికై కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాల సమస్యలను రాష్ట్రప్రభుత్వం గాలికి వదిలేసిందని తెలిపారు. కేంద్ర ప్రబుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తారని తెలిపారు. గతంలో ఏఐఎస్ఎఫ్‌లో కళాశాల ప్రెసిడెంట్‌గా నియోజకవర్గ అధ్యక్షుడుగా అలాగే కార్యదర్శిగా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా కోశాధికారిగా కొనసాగుతూ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి సిపిఐ జిల్లా సమితికి సిపిఐ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమితి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రామభక్తులకు చేరిన అక్షింతలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



అక్షింతలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

కళ్యాణదుర్గంలో రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రెస్టు ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణ అయోధ్య అక్షింతల పంపిణీ ప్రముఖ వైపి రమేష్ చేతులు మీదుగా అయోధ్య అక్షింతలు పట్టణంలోని వివిధ కాలనీల రామ భక్తులకు అందజేశారు. వీరు తమ వీధిలోని రామ భక్తులను కలుపుకొని జనవరి 1వ తేది నుంచి ప్రతి ఇంటికీ అక్షింతలు చేరే విధంగా పని చేస్తారు అన్నారు. జీవితంలో ఒకసారి మాత్రమే వచ్చే ఇలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో హిందూపరిషత్ న ఆయకులు జివి.రమణ, మేడా నాగభూషణం, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను తెలుసుకొంటున్న సర్పంచ్ భర్త మల్లికార్జున



సమస్య తెలుసుకొంటున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 29 ప్రభాతవార్త,

మండలంలోని యస్ కొండాపురంలో తాగునీటి సమస్య తీర్చాలని ప్రజలు సచివాలయంకు కాళీ బిందెలతో వచ్చి సమస్య తీర్చాలని వచ్చిన ప్రజల కు సమాదానంగా సర్పం చ్ భర్త మల్లికార్జున సమ స్యవున్న కాలనీకివెళ్ళి ప్రజలకువున్న సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం నుండి నిధులులేక చిన్న చిన్న పనులుకూడా చేయాలంటే ఇబ్బందిగా సర్పంచ్‌లకు వుందని నన్నున మ్ముకొని నాభార్యను సర్పంచ్‌గా గెలిపించిన ప్రజలకు సమస్యలు తీర్చడమే నాభాధ్యతగాతీసుకొని తాగునీటిసమస్యనుతీరుస్తానని ప్రజలకు వివరించారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె....



సమ్మె కొనసాగిస్తున్న అంగన్వాడీ హెల్పర్లు, వర్కర్లు

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తమ సమస్యలను పరిష్కరించే దాక సమ్మెను విరమించే ప్రశక్తే లేదని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్ల యూనియన్ నాయకురాళ్లు తేల్చి చెప్పారు. శుక్రవారం రాయదుర్గంలో కొనసాగుతున్న 17వ రోజు సమ్మెలో భాగంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో భాగంగా మాకు ఇచ్చిన హామీల మేరకు మాకు వేతనాలు పెంచాలని, మిని అంగన్వాడీతో సమానంగా చూడాలని, అలాగే గ్రాడ్యివిటి వర్ధింపచేయాలని, మా సమస్యలను తీరుస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటికి దాదాపు నాలుగున్నర సంవత్సరాలైనప్పటికి తమను ఏమాత్రం పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారని, మేము సమ్మెలో కూర్చొని మా డిమాండ్ల కోసం అడుగుతుంటే అధికారుల ద్వారా మా సెంటర్ల తాళ్లాలను దౌర్జన్యంగా పగులగొట్టి చిన్నారులకు, లబ్దిదారులకు అరకొర పౌష్టికాహారం అందిస్తున్నారని, ఈ చర్య సరికాదని, త్వరలోనే మా డిమాండ్లను స్వీకరించి మాకు న్యాయం చేయాలని అంతవరకు సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ నిలిచారు.

## ఈ చట్టాన్ని ఇంకా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సివిల్ సప్లై కలెక్టర్ కేతన్‌గార్గ్

జాతీయ వినియోగదారుల వారోత్సవాల ముగింపులో సివిల్ సప్లై కలెక్టర్ కేతన్‌గార్గ్ ఉద్యమంలా ఈ చట్టంను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి అభినందనలు తెలియజేస్తూ కళ్యాణదుర్గం లాంటి మారుమూల ప్రాంతంలో 1994 నుంచి ఈ హక్కుల పరిరక్షణ చట్టంపై బాగా పని చేసిన జిల్లా కనూ స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరిని అభినందించారు. కలెక్టర్ కూడా ఉద్యమంపై చల్లా కిషోర్ చెప్పిన విషయాలు శ్రద్ధగా విని ఇంకా ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి అని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి శోభారాణి, ఉద్యమ నేతలు చల్లా రాజశేఖర్‌చౌదరి, రవీంద్రరెడ్డి, నబీరసూల్, మోహన్, తోట చెన్నప్పలను, జర్నలిస్టు లింగప్రసాద్, రోజ్లీ, సెలిన చౌదరి పాల్గొన్నారు.

## వైకాపా నుండి తెదేపాలో చేరిక...

కణేకల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కాలవ...

మండల పరిధి లోని జక్కలవడికి గ్రామానికి చెందిన వైయన్ ఆర్ పార్టీ నాయకులు 15మంది శుక్రవారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన తెదేపా కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలుగా అవలంబిస్తున్న విధివిధానాలను జక్కలవడికి వైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులకు నచ్చక టిడిపి పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. రానున్న 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయభేరి మోగించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లాలెప్ప, జక్కలవడికి టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమ్మెను విరమించాలి.. ఛైర్‌పర్సన్

రాయదుర్గం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



కార్మికులతో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప

పట్టణంలో తమ సమస్యలు పరిష్కారించాలంటూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాల్గవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప సమ్మె శిబిరం వద్దకు చేరుకొని కార్మికులతో మాట్లాడుతూ ప్రజా ఇబ్బందులు దృష్ట్యా సమ్మె విరమించాలని కార్మికులను కోరారు. మీ సమస్యలు పరిష్కారం కోసం తాము ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని సూచించారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ వైసిపి పాలనలో మున్సిపల్ కార్మికులకు అత్యంత మంచి చేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ మా సమస్యలను వెంటనే పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించే ప్రశక్తి లేదని, ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పట్టణ జనాభాకు ఎదురవుతున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా కౌన్సిల్ సభ్యులు అందరూ కూడా ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తిప్పేరుద్ర, నరసింహులు, మైలారప్ప, పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, పట్టణ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఇనుప పెట్టె..!

- పంచాయితీకి ఆదాయం కోసం ఏర్పాటా ?
- ఇనుపు పెట్టె వెనుక ట్రాన్స్‌ఫార్మర్
- అనుమతి జారీ కాలేదన్న కార్యదర్శి

చిలమత్తూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

చిలమత్తూరు మెయిన్‌రోడ్డులో గల ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌కు సమీపాన రోడ్డుకు అడ్డంగా అనధికారికంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుపై గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటన చోటు చేసుకుంది. అర్ధరాత్రిలో ఏర్పాటైన ఇనుప పెట్టెను (కమర్షియల్ షెట్టర్) శుక్రవారం ఉదయం చూసిన స్థానికులు ఎవరు ఏర్పాటు చేశారు, ఎవరి అనుమతులున్నాయి, ఇలా సందేహాలతో చర్చించుకుంటున్న సమయంలో సర్పంచు బంధువు ఓ వ్యక్తి పంచాయతీకి ఆదాయం వస్తుందనే ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పడం , అంతలోనే కొంత మంది వ్యక్తులు ఎవరు అనుమతులు ఎప్పుడు ఇచ్చారు అని ప్రశ్నలు సంధించడంతో కొంత సమయం గందరగోళంగా బస్టాండ్ ఆవరణం మారింది. ఇదే విషయాన్ని ప్రభాతవార్త పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఇనుప పెట్టె ఏర్పాటుపై ఇంతవరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోలేదని, లైసెన్స్ విధానం ద్వారా అనుమతులు నిబంధనల మేరకు పొందవచ్చని వివరించారు.

## అన్నదానం కోసం రూ.10 వేలు విరాళం

లేపాక్షి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షిలోని శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానంలో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమం కోసం గురువారం లేపాక్షి వెంకటనారాయణప్ప కుటుంబసభ్యులు రాంప్రసాద్ 10 వేల రూపాయలను శ్రీనివాసులు గురుస్వామికి అందచేశారు. అయ్యప్ప సన్నిదానంలో ఏర్పాటు చేసిన తరువాత అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాంప్రసాద్ అయ్యప్పల సన్నిదానంలో అన్నదానానికి నగదు విరాళంగా అందచేశారు.

## జనవరి 6న విద్యార్థి సంఘాల ర్యాలీ

హిందూపురం టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

జనవరి 6వ తేదీన విద్యార్థి సంఘాలు హిందూపురం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు తెలిపారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ కళాశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఎస్‌టియు వజ్రోత్సవాలకు జయప్రదం చేయండి

కుందుర్పి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



వజ్రోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండలంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 75 వసంతాలు పూర్తి అయిన శుభ సందర్భంగా జనవరి 12, 13 తేదీలలో జిల్లా వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నందున కుందుర్పి మండల విద్యాశాఖాధికారి హెచ్.తిప్పేస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కిష్టప్ప చేతుల మీదుగా ఎస్‌టియు ఏపి వజ్రోత్సవ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.కృష్ణమూర్తిరాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం రాకపూర్వమే నిజాం నిరంకుశ పాలకుల వ్యతిరేకంగా ఏర్పడి 09/06/1947లోనే సివిల్ సర్వీసెస్ జాయింట్ యాక్షన్ కమిటీలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండి అప్పటి నుంచి నిరంతరంగా ఉపాధ్యాయ సమస్యల సాధనలో ముందుండి సాధించిన ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుంది. కావున 12, 13 తేదీల్లో జరుగు వజ్రోత్సవ సంబరాలకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ జి.చెన్నరాయప్ప, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ హనుమంతప్ప, కుందుర్పి మండల అధ్యక్షులు వై.రాజు, ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేది ఉపాధ్యాయులే - ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఆర్.జె.రత్నాకర్

విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేలా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, వారి పాత్ర కీలకమైందని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పేర్కొన్నారు. శుక్రవారం యుటిఎఫ్ రూపొందించిన-2024 క్యాలెండర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.జె.రత్నాకర్ మాట్లాడుతూ, యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధితో నిరంతరం పోరాడుతూనే ఉంటుందన్నారు. సామాజిక స్పృహతో విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. సమాజ మార్పులో ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా ఉంటుందని, యుటిఎఫ్ రూపొందించిన డైరీలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన జీవోలను రూపొందించడం చాలా మందికి ఉపయోగపడుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కందుకూరి శివ, లక్ష్మినారాయణ, నాయకులు నరేష్, గోపి, చంద్ర, కృష్ణ, రమేష్, సుధాకర్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## మస్జిద్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ నిరసన

కొత్తచెరువు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పంచాయతీ కార్యలయం ముందు నిరసన తెలుపుతున్న ముస్లిం సోదరులు

మండలకేంద్రమైన కొత్తచెరువులోని దర్గా వీధిలో ఉన్న కౌనేయిన్ మస్జిద్ వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ముస్లిం సోదరులు నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా ఈ సమస్యను పరిష్కరించాలని ఎన్నో సార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించడం జరిగిందని, అయినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం మస్జిద్‌లో 5 పూజలు నమాజు ఆచరిస్తామని, మస్జిద్‌లోకి వెళ్ళాలంటే మురుగునీరు గుండావెళ్ళాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రోడ్లమీద పెద్ద ఎత్తున మురుగునీరుచేరడంతో కాలు ఎత్తి కాలు పెట్టాలంటే జుగుప్స కలుగుతోందని, ఆ ముగురునీరు తొక్కుకుంటూనే మస్జిద్‌లోకి ప్రవేశించాల్సిన దౌర్భగ్యం నెలకొందన్నారు. కావున ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం, అధికారులు స్పందించి అక్కడ కాలువలను ఏర్పాటు చేయడం ద్వారా డ్రైనేజీ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపాలని కోరారు.

## జలదీక్షతో నిరసన తెలిపిన సమగ్రశిక్ష ఉద్యోగులు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



జలదీక్షతో నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష ఉద్యోగులు దృశ్యం

విద్యాశాక సమగ్రశిక్ష కాం ట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 10వ రోజున వినూత్న నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయం వద్ద గల దీక్షా శిబిరం నుండి ర్యాలీగా వెళ్ళి చిత్రావతి నదిలో జలదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఉద్యమం ఆపేదిలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, కార్యదర్శి రామన్న, జిల్లా కార్యదర్శులు ఓబులేసు, ముకుంద, వెంకటరమణ, నాగరాజు, రవి, ఉమాదేవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరును నిరశిస్తూ టీడీపీ, జనసేన, సీపీఎం ధర్నా..!

**- ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశం బహిష్కరణ- ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు లేకుండా రాజకీయ పార్టీల సమావేశాలు పెట్టడంపై మండిపాటు- నియోజకవర్గంలో ఓటర్ల నమోదు విషయంలో తమకు అనేక అనుమానాలున్నాయని ఆక్షేపణ**

ఉరవకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న టీడీపీ, జనసేన, సీపీఎం నాయకులు

అధికారుల తీరును నిరశిస్తూ శుక్రవారం మధ్యాన్నం తెలుగుదేశం, జనసేన, సీపీఎం పార్టీల నాయకులు పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమంపై మధ్యాన్నం 3 గంటలకు రాజకీయ పార్టీల సమావేశం ఉంటుందన్న సమాచారంతో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ఒక్కరూ లేకుండా కేవలం ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ సాయి క్రిష్ణ వంశీ మాత్రమే సమావేశం నిర్వహిస్తుండటంతో వారు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రతినిధులు విజయభాస్కర్, మోపిడి గోవిందు, బెలుగుప్ప మల్లి, తిప్పయ్య, జనసేన ప్రతినిధి చంద్రశేఖర్, సీపీఎం ప్రతినిధి రంగారెడ్డి మాట్లాడుతూ గత 4 నెలల నుండి రాజకీయ పార్టీల సమావేశాన్ని అధికారులు తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారని వాపోయారు. ఒక్కసమావేశానికికూడా ఈఆర్ఓ రాలేదని కొందరు ఏఈఆర్ఓలతోనే సమావేశాలు కొనసాగిస్తూ వస్తున్నారన్నారు. గత సమావేశానికే ఈఆర్ఓ వస్తారని ఏఈఆర్ఓలు చెప్పారని అయితే ఈ సమావేశానికి ఈఆర్ఓ రాకపోగా ఏఈఆర్ఓలు కూడా లేరన్నారు. నియోజకవర్గంలో జరిగిన ఓటరు నమోదు విషయంలో తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. తాము సమావేశాల్లో వివరాలు అడిగితే అధికారులు ఇవ్వడంలేదని ఏవో సాకులు చెబుతూ దాటవేస్తున్నారని వాపోయారు. ఫారమ్-7 ఓటర్ల తొలగింపుల్లోనూ అనేక లోటుపాట్లు కనిపిస్తున్నాయని తమ సందేహాలను నివృత్తి చేసే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ఈఆర్ఓ ఎవరో కూడా తమకు తెలియదన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించిన రాజకీయ పార్టీల సమావేశం పకడ్బందీగా నిర్వహించి తమ సందేహాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.

**ఉదయం సమాయాల్లో సమావేశం నిర్వహించాలి :** రాజకీయ పార్టీలతో సమావేశాలను ఎన్నికలు అధికారులు ఉదయం సమయాల్లోనే ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ మండల అధ్యక్షులు మధుసూదన్ డిమాండ్ చేశారు. మధ్యాన్నం 3, 4 గంటలకు సమావేశాలు నిర్వహిస్తుండటంవల్ల తాము సమావేశాలకు హాజరు కాలేకపోతున్నాయని దీంతో సమస్యలు, లోటుపాట్లు బయటపడటంలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని అధికారులు ఉదయం సమయంలో పారదర్శకంగా సమావేశాలు నిర్వంచాలని కోరారు.

## అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల సూపర్ 60 షెడ్యుల్ విడుదల

**- విద్యార్థులు జనవరి 20లోపు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి**

**- పోస్టర్లు విడుదల చేసిన గుత్తి డివిజన్ ఉప విద్యాధికారి శ్రీదేవి**

ఉరవకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సూపర్ 60 షెడ్యూల్ పోస్టర్లను విడుదల చేస్తున్న గుత్తి డివిజన్ ఉప విద్యాధికారిణి శ్రీదేవి, గణిత ఉపాధ్యాయులు

అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సూపర్ 60 ఉచిత శిక్షణ 2024 షెడ్యూల్ పోస్టర్లను గుత్తి డివిజన్ ఉప విద్యాధికారిణి శ్రీదేవి శుక్రవారం గణిత ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. పట్టణంలోని ఎస్.కె.ఉన్నత పాఠశాలలో జరిగిన గణిత కాంప్లెక్స్ సమావేశంలో పోస్టర్లను విడుదల చేసిన ఉప విద్యాధికారిణి శ్రీదేవి మాట్లాడుతూ అభయ, నిస్వార్థ ఫౌండేషన్లు అందించే ఉచిత శిక్షణతో ప్రతి ఏడాది పదుల సంఖ్యలో విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకొంటున్నారన్నారు. గణిత కాంప్లెక్స్ సెక్రెటరీ, నిస్వార్థ ఫౌండేషన్ అధ్యక్షులు తాటికొంట వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. 10వ తరగతి పరీక్ష పూర్తీ అయిన తరువాత ఇంటర్మిడియట్‌లో చేరాలనుకునే వారికి ఎపీ ఆర్జేసీ, ఇంజనీరింగ్ చేయాలకునేవారికి పాలిటెక్నిక్, కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మిడియట్ చదవాలనుకునే వారికి ఆర్డీటీ సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు అభయ, నిస్వార్థ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో ఏప్రిల్ మోదటి వారం నుండి 30 రోజులు ఉచిత గురుకుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఉచిత వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ అభయ ఫౌండేషన్ అందిస్తుందని వారికి శిక్షణను నిస్వార్థ ఫౌండేషన్‌లోని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విషయ నిపుణులు, పాఠ్యపుస్తక రచయితలచే విలువలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 10వ రతగతి చదువుతున్న విద్యార్థులు సూపర్ 60 శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు విద్యార్థుల ఎంపిక 3 దశల్లో జరుగుతుందని తొలి దశలో జనవరి 20లోపు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని రెండవ దశలో వారు 21న దగ్గరలోవున్న 12 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో మొబైల్ ఫోన్లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. మూడవ దశలో అనంతపురంలోని ఆఫ్‌లైన్‌లో పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. అత్యున్నత ప్రతిభ కనబర్చిన అనంతపురం, సత్యసాయి జిల్లాల నుండి 60 మంది చొప్పున 120 మందిని ఎంపికచేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.

## ఘనంగా కెజిఎ గుప్తా వర్ధంతి వేడుకలు

అగళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాలో ఒకపక్క విసేరిసినట్లు ఉండే మారుమూల అగళి మండలంలో 1997 సంవత్సరంలోనే దివంగత రిటైర్డ్ హెచ్ఎం కెజిఎ గుప్తా తన సొంత పెన్షన్ డబ్బులతోపాటు తన శిష్యులతో విరాళాలు సేకరించి పేద విద్యార్థులకోసం కళాశాలను నిర్మించారు. ప్రస్తుతంజూనియర్ కళాశాలతో పాటు డిగ్రీ కళాశాల ఒక పాఠశాల జరుగుతోంది. అప్పుడు పేద విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేరని ఉద్దేశ్యంతో వందలాది కిలోమీటర్లు తనశిష్యులు ఉన్నచోటుకి వెళ్లి విరాళాలను సేకరించి కళాశాలను నిర్మించారు. కెజిఎ గుప్తా డిసెంబర్ 29 పుట్టిన రోజుతోపాటు గిట్టిన రోజు కూడా అతని వర్ధంతి వేడుకలను ప్రిన్సిపాల్ రఘురామ్, కళాశాల అధ్యాపకులు, పాఠశాల టీచర్లు, కమిటీసభ్యులుకలిసి ఘనంగానిర్వహించారు. విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటుచేశారు. దివంగత కెజిఎగుప్తా సేవలను కొనియా డారు. హైస్కూల్‌లోఉన్నప్పుడే 40సంవత్సరాలకితమే తనసొంతడబ్బులతోపేద విద్యార్థులకు పుస్తకాలు, జామెట్రీబాక్సులు, డ్రస్సులను పంపిణీచేశారని, ఫీజులు కట్టలేనివారికి ఫీజులుచెల్లించారని, తనసొంతడబ్బులతో తాగునీటి పంపుసెట్‌ను ఏర్పాటు చేశారని, ఆ కాలంలోనే ఐదు డిగ్రీలు సంపాదించి, చదువులో ఒక స్థానాన్ని గైకొన్న మహా వ్యక్తి అని వైశ్య కులంలో పుట్టినా తన డబ్బును విద్యాదానంకోసం ఖర్చుచేసినవ్యక్తిఅని, వారిసేవలను వక్తలు కొనియాడారు.



చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డికి ఘనంగా సన్మానం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ మొట్టమొదటి మహిళ చైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి శుక్రవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా గ్రంథాలయంలో ఉన్న సిబ్బంది కొరత నూతన భవననిర్మాణాలు, మరమ్మత్తులు నూతన పుస్తకాల కొనుగోలు డిమాండ్ పుస్తకాలు గ్రంథాలయ పన్ను వసూళ్ల పలు సమస్యలపై తనదైన శైలిలో పరిష్కరించారు. ఇందులో భాగంగా ఇందులో భాగంగా 3 గ్రేడ్ 3 గ్రంథా లయ అధికారి 10 ఆఫీస్ సబార్డినేట్ 1 రికార్డు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అలాగే 40 లక్షల రూపాయలతో కనగానపల్లి శాఖ గ్రంథాలయము 16 లక్షలతో చైర్మన్ ఛాంబర్ ఆధునీకరణ పాత పత్రికల విభాగం మరమ్మత్తులు 25 లక్షల ఎంపి నిధులతో నార్పల శాఖ గ్రంథాలయం నూతన భవనము నిర్మించడం జరిగింది. 36 లక్షలతో నూతన పుస్తకాల కొనుగోలు చేయడం జరిగింది. పుస్తకాన్ని క్షిప్త కేంద్రాలలో పని చేయుచున్న వారికి వెయ్యి రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు రెమ్యునరేషన్ పెంచడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు బాల నరసింహారెడ్డి, ఉద్యోగ సం ఘం నాయకులు, ప్రతాపరెడ్డి రవికుమార్‌నాయుడు, రామాంజి నేయు లు, శ్రీనివాసులు కమ్మన్న ఖాజామొద్దీన్, విజయ భాస్కర్ ఇంతియాజ్, జి.కృష్ణయ్య, జయరాం కావేరి గంగాధర్ మల్లికార్జున బాలచంద్రప్రసాద్ వివిధ గ్రంథాలయాల నుంచి వచ్చిన గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.



: ఉమా మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# భారతదేశ అత్యున్నత యువ పురస్కారానికి ఎంపికైన బిసాటి భరత్

అనంతపురం న్యూ టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు చెందిన బిసాటి భరత్ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారు యువతకు అందించే అత్యున్నత యువ పురస్కారానికి ఎంపికైనట్లు భారత ప్రభుత్వం వారు ఈ మైల్ ద్వారా తె లియజేశారు. ఈ అవార్డును జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే 27వ జాతీయ యువజనోత్సవాలలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా అందుకోనున్నారు. పుట్లూరు మండలంలోని కందికాపుల గ్రామంలోని బి.ఆది నారాయణ-బి.చంద్రికా దేవిల కుమారుడు బిసాటి భరత్. బిసాటి భరత్ మాస్టర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయము, అనం తపురం, మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్, ఎకనామిక్స్, ఇందిరా గాంధీ యూనివర్సిటీ, న్యూ ఢిల్లీ. బిసాటి భరత్ 2014 నుంచి ప్రగతి పథం యూత్ అసోషియేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి నెహ్రూ యువ కేంద్ర, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సైనిక సంక్షేమ శాఖ లాంటి ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి జిల్లా లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

**అవార్డులు :** బిసాటి భరత్ ఇప్పటికే పలు అవార్డులను పొందారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో అవార్డులను అందుకొన్నారు. బ్రిటన్ ప్రభుత్వం తరుపున ప్రిన్సెస్ దయానా అవార్డును అందుకున్నారు. అలాగ జాతీయ స్థాయిలో స్పీక్ ఫర్ ఇండియాలో ఉత్తమ వక్తగా అవార్డు పొందాడు. ఇప్పటికే జాతీయ సేవా పథకం ద్వారా రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు.



బిసాటి భరత్

# శ్రీ చైతన్యలోఘనంగా స్పోర్ట్స్ వే డుకలు

అనంతపురం న్యూ టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సి అండ్ ఎం బ్యాచ్‌డే స్కాలర్ క్యాంపస్‌లో స్పోర్ట్స్ మీట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజిఎం సుబ్బారెడ్డి 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ సిఐ ప్రతాప్‌రెడ్డి ఎస్ఐ చంద్రశేఖర్ హాజరై క్రీడా పతాకావిష్కరణ చేసి క్రీడా జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏజిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు చదువులోనే కాకుండా ఆటపాడలలో కూడా తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకోవడం వల్ల పిల్లల మానసిక స్థాయి ఎంతో తెలుస్తుందని అలాంటి అవకాశాలను శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ చదువుతోపాటు క్రీడల్లో కూడా సమాన అవకాశాలను కల్పించడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. 4వ పట్టణ సిఐ ప్రతాప్ మాట్లాడు తూ.. విద్యార్థు లు అందరు తమ దేహ దారుడ్యాన్ని పెంచుకోవడానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడుతాయని తద్వారా మానసిక ఉల్లాసాన్ని పొంది చదువుపైన మరింత శ్రద్ధ కనబర్చడానికి పరోక్షంగా ఆటలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధకృష్ణనాయుడు, డీన్లు శ్రీనివాస్, రిషి, సతీష్, పిఇటిలు రవిరాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్‌డే మీట్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# అనంత బాలోత్సవం-2024 పిల్లల పండుగకు ఆత్మీయ ట్రస్ట్ చేయూత

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

2024 అనంత బాలోత్సవం పిల్లల పండుగ ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్, న్యూటౌన్, అనంతపురంలో జరిగే కార్యక్రమానికి ధర్మవరం పట్టణానికి చెందిన ఆత్మీయట్రస్ట్ వారు శుక్రవారం రోజున రూ.20వేలు చెక్కును బాలోత్సవ కమిటీ ఆ ర్గనైజింగ్ సెక్రెటరీ వి.సావిత్రికి ఆత్మీయ ట్రస్టు చైర్మన్, యుటిఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రారెడ్డి, అనంతపురం యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య, శ్రీసత్యసాయి జిల్లా యుటిఎఫ్ గౌరవా ధ్యక్షులు భూతన్న, అనంతపురం జిల్లా ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి ఎన్. రమణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ బాలోత్సవంలో 36 అకాడ మిక్, 26 సాంస్కృతిక విభాగాలు మొత్తం 62 ఈవెంట్లలో పోటీలు నిర్వహి స్తారని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆత్మీయ ట్రస్టు సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ ట్రస్టు సభ్యులు జశ్వంత్, కృష్ణజా తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

# ఉద్యోగుల హక్కులను కాల రాయాలని చూస్తే సహించేది లేదు

అనంతపురం న్యూ టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఉద్యోగుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంధ్రనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హక్కుల కోసం పోరాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు నోటీసులు ద్వారా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. రెండు రోజుల క్రితం జిల్లాలో కేజిబివిలో పనిచేస్తున్న సిఆర్‌టిలు, పిజిటిలు హక్కుల సాధన కోసం సమ్మెలో వెళ్లారనే కారణంతో 61 మందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం అనేది సబబు కాదన్నారు. సమస్యల సాధన కోసం వారు శాంతియుత సమ్మెలో పాల్గొంటుంటే ఆ విధంగా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



డెగావత్ రవీంధ్రనాథ్

# ఏపి ప్రభుత్వ వైద్యుల కార్యవర్గంలో డాక్టర్ రమణానాయక్‌కు చోటు

శింగనమల, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ వైద్యుల రాష్ట్ర కార్యవర్గంలో ఉమ్మడి జి ల్లాలు అనంతపురం, సత్య సాయి జిల్లాల నుంచి శింగనమల కమ్యు నిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న జనరల్ సర్జన్ డాక్ట ర్ రమణా నాయక్‌కు రాష్ట్ర కార్య వర్గంలో చోటు కల్పించారు. శుక్ర వారం గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక కాబడింది. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి వైద్యులు ఈ సమావేశానికి హాజరయ్యా రు. డాక్టర్ రమణానాయక్, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించా రు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డా.రమణనాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న వైద్యులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సంద ర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ.. గతంలో డాక్టర్ రమణా నాయక్ 10 సంవత్సరాలు జిల్లా స్థాయి కమిటీలో పని చేసి రాష్ట్రస్థాయిలో చోటు దక్కించుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.

# జనవరి 6న మండల సర్వసభ్య సమావేశం

## - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండల సర్వసభ్య సమావేశం వచ్చే నెల జనవరి 6వ తేది శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి తెలిపారు. కావున మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎంపిటిసిలు జిల్లా పరిషత్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు గ్రామ పంచాయితీ సర్పంచులు, పంచాయిత ఈ కార్యదర్శిలు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులందరూ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులు స్వయంగా ఈ సమావే శానికి తప్పక హాజరు కావాలని, సదరు అధికారులందరూ వారివారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలు వెంట తీసుకుని రావాల్సిందిగా ఆమె తెలిపారు.



ఎంపిడిఓ నిర్మలాకుమారి

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఈ నెల 28, 29 రెండు రోజులుగా కడప సైంట్ జోసెఫ్ స్కూల్‌లో జరుగుతున్న రాష్ట్రస్థా యి విజ్ఞా వైజ్ఞాన ప్రదర్శనలో అనంతపురంజిల్లాకు చెందిన నాలుగు ప్రాజెక్టులు దక్షిణ భారత సైన్స్ ఫైర్‌కు ఎంపిక అయ్యాయని ఎంపిక జిల్లా విద్యా శాఖాధికారి వి.నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి బాల మురళీ కృష్ణ, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి విభాగం నుంచి రెండు ప్రాజెక్టులు, గ్రూపు విభాగం నుంచి ఒక ప్రాజెక్ట్, ఉపాధ్యాయ విభా గం నుంచి ఒక ప్రాజెక్టు ఎంపికైనవి. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న తొమ్మిది ప్రాజెక్టులలో నాలుగు సైత్ ఇండియాకు ఎంపిక కావడం విశేషమన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రోత్సహించిన ప్రధానోపాధ్యా యులను, ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.



అవార్డు అందుకుంటున్న దృశ్యం

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీని రద్దు చేయాలి

## ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్29ప్రభాతవార్త:

ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీని రద్దు చేయాలని ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గడ్డం ముత్యాల పుచిన్న పెద్దన్న, రమణ, అక్కులప్ప, నాగభూషణం,మల్లి, ఓబులేసు, సుదర్శన్, హనుమంతు, జయ ప్రకాష్, సాకే నరసింహులు, చంద్ర, మురళి, సత్యమయ్య, సంజీవులు శుక్రవారం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్,డిడికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీలో కేసులు ఉన్న వారికి,అదే విధంగా గతంలో రెండు సార్లు పనిచేసినవారికి,ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందినవారికి ఇవ్వడం జరిగింది తప్ప ఎస్సీ,ఎస్టీల జాతి కోసం, సమాజ సేవ చేయని వారికి ఇవ్వడం జరిగిందని కావున ఆ కమిటీని వెంకటనే రద్దు చేయాలని కోరుతూ జెసికి కోరగా ఆయన స్పందించి వీటిపై విచారణ చేసి తగ్గ న్యాయం చేస్తామన్నామని తెలపడం జరిగిందన్నారు.



జెసి కేతన్ గార్గ్‌కు వినతి పత్రం అంద జేస్తున్న ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు.

# క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చు

## పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి.

అనంతపురం రూరల్, డిసెంబర్29ప్రభాతవార్త:

క్రీడలతో మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చాన్ని పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి పేర్కొన్నారు.అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఇక్కడ ఆలమూరు, కట్టకిందపల్లి గ్రామాల క్రీడకారులు పోటీలలో పాల్గొన్ని ఆటలు ఆడారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందనే ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.క్రికెట్,కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ క్రీడాపోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# రుద్రంపేట నుంచి సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలివెళ్ళిన నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్29ప్రభాతవార్త:

అనంత నియోజకర్గం అనంత కేంద్రంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి అన ంత రూరల్ మండలం రుద్ర ం పేట గ్రామ పంచాయితీ నుంచి జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళి సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు.



సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలివెళ్ళుతున్న నాయకులు,కార్యకర్తలు.

# ఎస్‌వియు పరిశోధకుడికి డాక్టరేట్ ప్రధానం

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లెకు చెందిన మోదు పల్లి వాసు కుమారుడు ఎం.వెంకటాచలపతికి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. హిస్టరీ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ టి.నాగమ్మ పర్యవేక్షణలో ఇండస్ట్రీస్ ఇన్ ఆంధ్ర (1300 ఏడి - 1600 ఏడి ) అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు క ంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన రాసిన ఐదు పరిశోధనా వా ్యసాలు ప్రముఖ అంతర్జా తీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈయన గతంలో అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, చరిత్ర శాఖలో పరిశోధకుడిగా ఉండి బాబూ జగ్జీవన్ రామ్-ఏ ప్రొఫైల్ అనే టైటిల్‌పై సిద్దాంత గ్రంథాన్ని ఆ యూనివర్సిటీకి సమర్పించి పరిశోధక పట్టా అందుకున్నారు.



ఎం.వెంకటా చలపతి

# వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవ్.. భవిష్యత్తు టిడిపి, జనసేనపార్టీదే

## - జి.కొట్టాల, కాళాపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడిపి, జనసేనపార్టీదే అని గుంతకల్లు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పేర్కొన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేనపార్టీల గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ ప్రజలతో మమేకం అవుతున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ శుక్రవారం సాయంత్రం యువనేతలు ధర్మతేజ్‌గౌడ్, అనీల్‌గౌడ్, జనసేనపార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని జి.కొట్టాల, కాళాపురం గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని టిడిపి, జనసేనపార్టీ జట్టును గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్థవ్యస్థంగా మార్చివేయటం ద్వార రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందం గా తయారైందని విమర్శించారు. నియంతృత్వ పోకడలను అవలం భిస్తున్న పాలకులు రాష్ట్రాన్ని అందకారంలోకి నెడుతుండటంతో ప్రజలు జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు. యువనాయకుడు ధర్మతేజ్‌గౌడ్ మా ట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుల్లా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జనసేనపార్టీ అద్యక్షులు ధనుంజయ మాట్లాడుతూ రాబోయేది జనసేన టిడిపి ప్రభుత్వమే అని తద్వార రాష్ట్రం అభివృద్ధి సాధించి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుమ్మనూరు వెంకటేష్, తలారి మస్తానయ్య, రాయల్ రామయ్య, శ్రీనివాస యాదవ్, పాళ్యం నారాయణ స్వామి, జింకల రామకృష్ణ, రాజేష్ నాయక్, పల్లె శ్రీనివాసులు, ఎం.హెచ్. లక్ష్మి నారాయణరెడ్డి, హమాలీ గోపాల్, కరూరు శివశంకర్, వడ్డే ఆనంద్, లక్ష్మి దేవి, అంజలి, సుధర్శన్, రాయల్ రావయ్య, మారుతీరెడ్డి, దేవదాసు, ఓబులేసు, సుంకిరెడ్డి, తిప్పారెడ్డి, అంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి, మురళీ, మల్లిఖార్జున, చంద్రశేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ, వెంకటేష్, శ్రీనివాసులు, జనసేనపార్టీ నాయకులు వేణుగోపాల్, సుధాకర్, లక్ష్మన్న, లాలు స్వా , జమీర్, సిద్దు, ఖాజా, సూర్యనారాయణ, షేక్షావలి, భాస్కర్‌గౌడ్, రాము, సురేష్ ఆయాపార్టీల శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



చంద్రబాబును గెలిపించాలని మహిళ లను అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



మహిళలకు టిడిపి పథకాలను వివరిస్తున్న యువనాయకులు ధర్మతేజ్‌గౌడ్.

# .డా.స్వామినాథన్ సిఫార్సులు అమలు పరచాల్సిందే..

## - రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు చరమగీతం పాడాల్సిందే - ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే రుణమాఫీ తప్పనిసరిగా జరగాలని ప్రతి పంటకు గిట్టుబాటు ధర కప్పించాలని సిపిఐ అనుబంధం ఏపి రైతు సం ఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్యప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ అనుబంధ రైతు సంఘం 13వ జిల్లా మహా సభలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముందుగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపాన్ని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య ఆవిష్కరించడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు పుష్పాంజలి సమర్పించారు. ఈనేపథ్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోవిందు, మధుయాదవ్, నారాయణ అధ్యక్షతన జరిగిన మహా సభలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ.. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తేరైతులు సుభిక్షంగా ఉంటారన్నారు. దేశానికి అన్నం పెట్టేరైతన్నకు సహాయం చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని పాలక ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయన్నారు. రాజమండ్రిలో 8, 9 తేదీల్లో రైతు సంఘం రాష్ట్ర మహా సభలు నిర్వ హిస్తున్నామన్నారు. రైతు సంఘం రాష్ట్ర వ్యాప్తంగా బల పబడిందని అనేక ఉద్యమాలతో అనేక విజయాలు సాధించామన్నారు. కృష్ణ జలాలు సాధించడమే కాకుండా ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంతో నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు చరమగీ తం పాడాల్సిందేనని రామచం ద్రయ్య రైతు సంఘం నాయకు లకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతున్న దృశ్యం

# నేడు, రేపు మద్యం షాపులు బంద్ చేయాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ఈ నెల 30, 31 రెండు రోజులు మద్యం అమ్మకాలను బంద్ చేయాలని సీపిఐ (యంయల్) లిబరేషన్ పార్టీ, ఏఐసిఎ నేషనల్‌కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ ఆలం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 2024 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 31వ తేది యువత సంబరాల పేరుతో పలు ఘటనలు చోటు చేసుకునే అవకాశము ందన్నారు. ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్ తీయడము, ఇలాంటి చర్యల వలన సామాన్య ప్రజలు భయభ్రాంతులకు గురవుతారన్నారు. 2024 సంవత్స రము ఆనందంగా ప్రారంభం కావాల్సిఉందని, అయితే 31వ తేది రాత్రి శాంతి భద్రతలు కఠినంగా అమలు చేయకపోతే నూతన సంవత్సరంలో అనేక మంది కుటుంబాలలో తీవ్ర విషాదఛాయలు జరుగుతాయన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం డిసెంబర్ 30, 31 తేదీల్లో బార్లు, బ్రాందీ షాపులు బంద్ చేయాలని, అలాగే 31వ తేదీ రాత్రి ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఏఐసిసిటియు నాయకులు షామీర్, అనిల్, నరేష్, నరసింహా, మహబూబ్ వలి, దాదు, రోషన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఎల్ డిపో ఏడిఎంకు ఈఎస్‌గా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంతపురం ఐఎంఎల్ డిపో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి.రామ మోహన్‌రెడ్డికి ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఈఎస్)గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం గురువారం జీవోను విడుదల చేసి ంది. ఆయన 1995 గ్రూప్-ఏ పరీక్ష వ్రాసి 1995లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైయ్యారు. అనకాపల్లి, వైజాగ్ జోన్‌లో ఎస్ఐగా పనిచే శారు. ఆ తర్వాత 2002లో సిఐగా పదోన్నతి పొంది అనకాపల్లి, వైజాగ్ సిటిలో పనిచేశారు. 2009 జూలైలో ఏఈఎస్‌గా పదోన్నతి పొంది ఏలూరులో మూడు నెలలు పనిచేసి ఆ తర్వాత అనంత పురం జిల్లా ఐఎంఎల్ డిపోకు బదిలీ అయ్యారు. రెండు రోజుల క్రితం ఈఎస్‌గా పదోన్నతి పొందారు. ఆయన ప్రస్తుతం ఐఎంఎల్ డిపో ఇన్‌చార్జ్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. దాదాపు ఒక వారంలో ఈఎస్‌గా పోస్టింగ్ కూడా కేటాయించనున్నారు.ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఎక్సైజ్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



బి.రామ మోహన్‌రెడ్డి

# చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం- నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ



బాబుషూరీటీ భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్ర మంలో పాల్గొన్న బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం, డిశంబర్ 29 ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి,పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని శింగనమల నియో జకవర్గం టిడిపి ఇన్‌చార్జి బం డారు శ్రావణీశ్రీ అన్నారు. శుక్ర వారం బుక్కరాయసముద్రం పం చాయితీ పరిదిలోని విరు పాక్షేశ్వ రనగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహి ంచారు.ఇందులో బాగంగా విరుపాక్షేశ్వరనగర్‌లో ఇంటింటికి తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టో కర పత్రాలను నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు శ్రావ నీశ్రీ పంపిణీచేశారు.అనంతరం వారు మాట్లడుతూ టీడీపీ ప్రభుత్వం తోనే మహిళలకు భరోసాఅని పేర్కొన్నారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు, బస్సుప్ర యాణం ,తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ,15000లు, ఆడబిడ్డనిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ,1500లు పథకాలు పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసేందుకు వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటుతో వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట టీడీపీ నాయకులు పసుపుల హనుమంతురెడ్డి,దండువారిపల్లి ఆదినారాయణ,ఓబులపతి,జింకా శివా,రామచంద్ర,తోపాటు టీడీపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి

## - సామాజిక బస్సు యాత్రకు నిరసనగా టిడిపి నల్ల బెలూన్లు ఎగరవేసి నిరసన

అనంతపురం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు నిరసనగా అర్బన్ టిడిపి శ్రేణులు నల్లబెలూ న్లు ఎగరవేసి నిరసన తెలిపారు. శుక్రవారం బిసిల ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నల్ల బెలూన్లు ఎగుర వేశారు. ఈసందర్భంగా దేవళ్లమురళీ, సైపుద్దీన్, విజయశ్రీరెడ్డి, సరళ మాట్లా ్డుతూ.. వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల సంవత్సరాల పాలన కాలంలో రాష్ట్రానికి ఏం వెలగబెట్టారని సామాజిక బస్సు యాత్ర చేపట్టారని విమర్శి ంచారు. రాష్ట్రంలో పరిపాలన ఆగమ్య గోచరంగా ఉందని, ఒకవైపు నిరుద్యోగం పెరిగి పోయిందని, పరిపాలన పూర్తిగా స్తంభించిందని గుంతలమయంగారోడ్లు మారాయని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, రాష్ట్రానికి మీరు ఏం వెలగబెట్టారో చెప్పాలన్నారు. బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నల్ల బెలూన్లు ఎగరవేశారు. కార్యక్రమంలో దేవళ్ల మురళీ, గోపాల్‌గౌడ్, పోతుల లక్ష్మి నరసింహులు, జేయం బాషా, సైపుద్దీన్, రఫీక్ అహ్మద్, శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్‌చౌదరి, సురేంద్ర, మురళీ, చలం, రవికుమార్ చౌదరి, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, సరళ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న టిడిపి నేతలు

# డిటిడబ్ల్యూవో అన్నాదొరకు ఘనంగా వీడ్కోలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అన్నాదొర డిడిగా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం నగరం లోని సిపివో ఆఫీసులో వీడ్కోలు, సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోషియల్ వేల్ఫేర్ జేడీ, ఇన్‌చార్జ్ డిటిడబ్ల్యూవో ఎస్. మదుసూధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ...డిటిడ బ్ల్యూవో అన్నాదొరకు నాకు చాలా ఏళ్ల పరిచయం ఉందని, నేనే జిల్లాకు వచ్చిన ఆరు నెలల్లోనే అన్నదమ్ములు మాదిరిగా కలిసి పనిచేశామన్నారు. ఇలాంటి మంచి వ్యక్తికి డిడిగా పదోన్నతి రావడం సంతోషకరమని, కానీ బదిలీ కావడం బాధాకరంగా ఉందన్నారు. బిసి వేల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్ డిటిడబ్ల్యూతో కలిసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం డిటిడబ్ల్యూవో అన్నాదొర మాట్లాడు తూ.. .అనంతపురం జిల్లాలో మూడున్నర సంవత్సరాలు పనిచేశానని, తనకు జిల్లా కలెక్టర్, జేసి, అన్ని సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు, పాత్రికే యులు, కుల సంఘాల నాయకులు బాగా సహకరించారన్నారు. అందరి సహకారంతో నాలుగు ఉత్తమ అవార్డులు పొందడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. డిడిగా పదోన్నతి వచ్చినందుకు సంతోషంగా ఉందని, అయితే అనంతపురం జిల్లాలోని అధికారులు , ప్రజలు తనపై చూపించిన ప్రేమాభిమానాలకు దూరం అవుతున్నందుకు కొంత బాధాగా ఉందన్నారు. జిల్లాలో తనకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన రెసిడెన్సియల్ స్కూల్స్ ప్రిన్సి పాల్స్,వార్డెన్లు,ఉద్యోగులు డిటిడబ్ల్యూవోను ఘనంగా సన్మానించారు.



డిటిడబ్ల్యూవోను సన్మానిస్తున్న సంక్షేమ శాఖల అధికారులు

# ఆరోగ్యకేంద్రాన్ని తనికిఖీచేసిన జిల్లా మలేరియా అధికారి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 29 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని,సచివాలయం 1 ను శుక్రవారం జిల్లా మలేరియా అది కారి ఓబులు,సబ్ యూనిట్ సూపర్వైజర్లు నూరుబాషా, శ్రీధరు మూర్తి అక్కడ జరుగుచున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేయ డం జరిగింది.అనంతరం వారు డాక్టర్ స్వాతిలక్ష్మి తో మాట్లడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్ర మానికి మైక్రో యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ఏ సచివాల యంలో కార్యక్రమం ఉందో రెండు మాడు రోజులు ముందుగానే వారికి తెలి యజేయాలన్నారు. కార్యక్ర మానికి సంబందించిన ఏర్పాట్లను తగిన సమయంలోనే పూర్తిచేయాల న్నా రు. జిల్లా కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మందులను ముందుగానే తెప్పించుకోవాల న్నారు .గ్రామంలోని ఫెర్రర్ కాలనిలో వ్యటించి నీటితొట్టెలను,ఓవర్ హెడ్డ్ ట్యాంకులను శుభ్రంచేయించారు.ఈ కార్యక్రమ ంలో వైద్యాదికారి డాక్టర్ స్వాతి లక్ష్మి, సిహెచ్ఓ మోహన్ రావు, సిబ్బంది చెన్నమ్మ ,సత్యానారాయణ,ధనుంజయ్య,శ్రీనివాసులు ,ఆదినారాయణమ్మ,ఆశా కార్య కర్తలు తదితిరులు పాల్గొన్నారు.



కాలనిలో పర్యటిస్తున్న వైద్యాదికారులు

**CHANGE OF NAME**

PATHAN DADAPEERA(OLD NAME) S/O PATHAN GHOUSEKHAN D.NO. 6-259, GAVISIDDESHWARA NAGAR, D.HIREHAL-515872, ANANTAPUR (DIST) ANDHRA PRADESH. CHANGING MY NAME FROM PATHAN DADAPEERA (OLD NAME) TO **PATHAN DADAPEER** (NEW NAME). HENCEFORTH, I AM BEING CALLED AS **PATHAN DADAPEER** FOR ALL PURPOSES.

## నీళ్లిస్తామని నమ్మించి రైతులను నట్టేట ముంచేశారు..!

**- కాలువను తెగొట్టి నామమాత్రంగా నీరిచ్చి గ్రామాల మధ్య చిచ్చు పెడుతున్నారు - నాడు ఈ పరిస్థితి వస్తే ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా మేము నీళ్లిచ్చి చూపాం - ఉరవకొండలో మీడియాతో ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ - శ్రీశైలం నుండి హంద్రీనీవాకు జనవరి 15 వరకు నీరు తీసుకోవచ్చని వెల్లడి - రూ.25 లక్షల ఖర్చుకు వెనుకాడి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శ**

ఉరవకొండ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

నీళ్లిస్తామని నమ్మించి జీబీసీ రైతులను అధికార వైఎస్సార్ నాయకులు నట్టేట ముంచేశారని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ వాపోయారు. శుక్రవారం ఆయన ఉరవకొండలో మీడియాతో మాట్లాడారు. జీబీసీ కింద 26వేల ఎకరాల్లో మిరప సాగైందని అయితే హెచ్ఎల్సీకు నీరు ఆగిపోవడంతో పంట చేతికందని పరిస్థితులు నెలకొని హం ద్రీనీవా నుండి నీళ్ల జీబీసీకు మళ్లించాలన్న డిమాండును రైతులు తెచ్చారన్నారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్షంగా తాము అధికార పార్టీ నాయకులకు నీళ్లిచ్చే అవకాశాన్ని కల్పించి పక్షం రోజులపాటు మౌనంగా ఉన్నామన్నారు. మేము అడుగేస్తే రాజకీయమవుతుందని అవులు ఆవులు కొట్లాడితే దూడ కాళ్ళు విరుగుతాయని సామెత మేరకు రైతులు ఇబ్బందులు పడకూడదని ఓపిక పట్టామన్నారు. రైతులకు నైతిక మద్దతునిస్తూ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. అయితే ప్రభుత్వం నుంచి ఏమాత్రం చలనం లేనటువంటి పరిస్థితుల్లో 4 గంటలపాటు జాతీయ రహదారిని దిగ్బంధించామన్నారు. అప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదులుతుందని భావిస్తే వైఎస్సార్ నాయకులు అక్కడికక్కడే వెళ్లి డిస్ట్రిబ్యూటరీ కాలువను తెగ్గొట్టి నీళ్లిచ్చే ప్రయత్నం చేసి గ్రామాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారన్నారు. గతంలో ఈ పరిస్థితి వచ్చినపుడు ఎవ్వరికీ ఇబ్బందులు లేకుండా తాము అందరికీ నీళ్లిచ్చి పంటలను కాపాడమన్నారు. ఇప్పుడు ఒక గ్రామానికి సరిపోయే నీళ్లిచ్చి 14 గ్రామాలు సరిపెట్టుకోమంటే ఎలా అని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. డీ2 డిస్ట్రిబ్యూటరీలో గడ్డి, జంబు తొల గించకుండా నీరు ముందుకు వెళ్లమంటే ఎలా పోతుందన్నారు. నీళ్ళు తరలింపునకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అలా కాకుండా 50వేలు ఖర్చు పెట్టి చిత్తశుద్ధి లేకుండా అధికార పార్టీ నాయ కులు వ్యవహరించారన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వ రరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి తాను రైతుల ఇబ్బందులను సజ్జల రామక్రిష్ణారెడ్డికు, ఈఎన్సీ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లానని కలెక్టర్‌కు ఇలా నీళ్లివ్వొచ్చని తానే సలహా ఇచ్చానని చెప్పారని అలాంటప్పుడు ఆయకట్టుకు నీళ్ళు ఎందుకు ఇవ్వలేక పోయారో చెప్పాల్సిందన్నారు. సమస్యను సీయం జగన్ దృష్టికి నిజంగా తీసుకొని వెళ్లివుంటే ఆయన నీళ్లివ్వమని చెప్పారా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. డీ2 డిస్ట్రిబ్యూటరీ ద్వారా 150 నుండి 170 క్యూసెక్కుల నీరు తీసుకొని వెళ్లివుం టే నేడు రైతులు రెండు తడులు పంటలకు నీరు పెట్టుకునే వారన్నారు. ఖర్చుకు జంకి తూతూమంత్రంగా కాలువ తెగ్గొట్టి గ్రామాల మధ్య చిచ్చుకు వైఎస్సార్ నాయకులు కారణమయ్యారని వాపోయారు. హం ద్రీనీవా కాలు వకు జనవరి 15 వరకు శ్రీశైలం నుండి నీరు తెచ్చుకునే అవకాశం ఉందని కళ్లబొల్లి మాటలు చెబితే తాము నమ్మే పరిస్థితుల్లో లేమని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

## రాప్తాడులో కచ్చితంగా ఈసారి ఎన్నికల్లో 30 వేలకు పైగా మెజార్టీతో గెలిచి తీరతాం

**- రాప్తాడులో ప్రశాంతత ఉండాలంటే మళ్లీ వైసీపీ జెండా ఎగరేయాలి**

**- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

వచ్చే ఎన్నికల్లో రాప్తాడు శాసనసభ స్థానం నుంచి పోటీ చేసి 30 వేల మెజార్టీతో నేను గెలుస్తాను. మా తాతల కాలం నుంచి ఈ నియోజకవర్గంలో ప్రజా సేవ చేస్తున్నాం.. ఇక్కడే పుట్టాను ఇక్కడే పోటీ చేస్తానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నెరవేరని హామీలతో 2014 లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రజల్ని నమ్మించి నిలువునా మోసం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. శుక్రవారం ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడులో ఆయా మండలాల పార్టీ కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సార ధులు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2024 జనవరి 1 నుంచి 3 వేలకు పింఛన్ పెంచుతున్నాం. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామం లోనూ పండుగల నిర్వహిద్దాం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలి. వైఎస్ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల ఇల్లు ఇచ్చాం. 1000 కోట్లు ఇంటి పట్టాలు, ఇళ్లకే ఖర్చు చేశాం. టిడిపి జెండాలు మోసిన వారికి కూడా ఇల్లు కట్టించాం. పథకాలు అందించాం. ఎక్కడా లేని విధంగా రాప్తాడు నియోజక వరాన్ని అహుడా పరిధిలోకి తీసుకొచ్చాం. పదవులు లేకున్నా రైతులు బాగు కోసం సొంత ఖర్చుతో ఉచిత బోర్లు వేశాం. ప్రకాష్‌రెడ్డి అనే వ్యక్తి జగనన్న పెట్టిన ప్రతినిధి అని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడానికి ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో తిరిగా. రెండు కోట్లు ఖర్చుతో ఆక్సీ జన్ సిలిండర్లు అందించా. నియోజకవర్గ ప్రజలకు కాయగూరలు సరుకులు అందించాం. కరోనా సమయంలో సునీతకు ప్రజలు కనబడలేదు. నెల రోజుల్లో తగరకుంట రోడ్డు పూర్తి చేస్తాం. ఇంటింటికీ కొళాయిలో భాగంగా పిఏ బిఆర్ నుంచి 36 కోట్లతో పనులు ప్రారంభిస్తాం. 21 కిలోమీటర్ల పైప్‌లై న్లు చేయిస్తున్నాం అని చెప్పారు. నిజాయితీగా ఉండి నియోజకవర్గా న్ని అభి వృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటా, జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని వర్గా లు అభివృద్ధి చెందుతాయి. రాప్తాడులో మళ్లీ ప్రశాంతమైన వాతావర ణం ఉండాలంటే వైఎస్ఆర్‌సిపి జెండా ఎగరాలి.

## అంగన్‌వాడీల పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం..!

మొదటిపేజీ తరువాయి... రూపాయల వరకు జీతం పెంచారని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచాడని తెలంగాణ కంటే ఒక వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానని చెప్పి నేడు మాట తప్పాడన్నారు. జగన్ ప్రభుత్వం 5 సార్లు విద్యుత్ చార్జీలు, 6 సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచిందని ఆకాశాన్ని అంటు తున్న నిత్యవసర ధరలతో చాలీచాలని



ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

జీతాలతో అంగన్‌వాడీలు ఇబ్బందులు పడాల్సి వస్తో ందన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చే జీతం జగన్ జేబులోంచి ఏమీ ఇవ్వడ లేదే దని కేంద్రం ఇస్తోం దని అన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పార్టీలో చరిచంచి అంగన్‌వాడీల సమస్యలపై పార్టీ త్వరలోనే స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తుందన్నారు. అంగన్ వాడీలు కేవలం 100 రోజులు ఓపికపడితే ఆ తరువాత తెలుగుదేశం ప్రభు త్వం అధికారంలోకి వచ్చి అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుం దన్నారు.

**ఆడబిడ్డల ఉసురు తగిలి ఎవ్వరూ బాగుపడిందిలేదు :**

ఆడబిడ్డల ఉసురు తగిలి ఎవ్వరూ బాగుపడినట్లు చరిత్రే లేదని జగన్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్ ప్రభుత్వం అన్ని వర్గాలనూ మోసం చేసిందని ఎన్నికల మేనిఫెస్టోలో 714 హామీలు ఇచ్చి 85 శాతం హామీలను అమలు చేయలేదని విమర్శించిన ఆయన కేవలం నవరత్నాల పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో బాగుపడిన వారికన్నా మోసపోయినవారే ఎక్కువన్నారు. పాలించే రాజు మనసుతో పాలన చేయాలని బెత్తంతోనో బెదిరింపులతోనో కాదన్నారు. ఈ సందర ్భంగా అంగన్‌వాడీలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, టీడీపీ నాయకులు రేగటి నాగరాజు, ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, మాదినేని రామాంజినేయులు, దేవినేని పురుషోత్తం, ప్యారం కేశ వానంద, చాబాల ఎర్రిస్వామి, నర్రా కేశన్న, యేళ్ళ తిమ్మప్ప, పి.రాజేష్, వేల్పుల శ్రీనివాసులు, సుంకన్న, శంకర సుదర్శన్, నూర్, నిమ్మల ప్రసాద్, రమేష్, రామక్రిష్ణ, పెద్దన్న, గోపాల్, సన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## మీ మేనిఫెస్టో.. మా మేనిఫెస్టోపై బహిరంగ చర్చకు సిద్ధమా..

మొదటిపేజీ తరువాయి... లక్షల కోట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చు చేసి పేదలు ఆర్థిక స్థాయిని పెంచే దిశలో ముందడుగు వేస్తున్నారన్నారు. నేడు రాష్ట్రంలో 70 శాతం మంది బడుగు బలహీన వర్గాలకు, పేదలకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరిందని కొనియాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలనను కొనసాగిస్తు న్నారన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే మిగిలిపోయింది తప్పా ఎన్నడూ ఆచరణకు నోచుకోలేదన్నారు. తొలిసారిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను చంద్రబాబునాయుడు ఓటు బ్యాంకుగానే వాడుతుంటే ఆయా వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నిలిచిపోతున్నారన్నారు. దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇవ్వడం వల్ల నేడు అనేక మంది ముస్లిం యువత ఉన్నత చదువులు చదివి డాక్టర్లుగా, ఇంజినీర్లుగా నిలిచిపోయా రన్నారు. అనంతపురం జిల్లాలో తిమ్మమ్మ మర్రిమానుకు ఉన్నంత వయస్సు చంద్రబాబుకు ఉందని కానీ ఏనాడూ ఆయన ప్రజా సంక్షేమ పాలనను అందించలేదన్నారు. ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా చైతన్య వంతమైన జిల్లా అని సామాజిక రాజకీయ చైతన్యం కూడా ఎక్కువ అన్నారు. సీఎం జగన్‌ని నమ్మి ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రూ.2.4 లక్షల కోట్ల బడుగు బలహీన వర్గాలకు అందించారన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సామాజిక సాధికార నినాదంతో తాము ఉనికి కోల్పోతామన్న భయంతో ప్రతిపక్ష పార్టీలన్నీ దొంగల ముఠాగా తయారయ్యాయని విమర్శించారు. సీఎంగా జగనన్నను మరోమారు చేసుకోవడం అంటే మనల్ని మనం గౌరవించుకోవడమే అన్నారు. ఎంపి తలారి రంగయ్య మాట్లా డుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సామాజిక సాధికారత అమలు అవుతూ నేడు అన్ని వర్గాలకు చట్ట సభల్లో నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత చేకూరుతోందన్నారు. జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. పేద ప్లిలలకు ఇంగ్లీష్ అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బిసి సెల్ రీజనల్ కో ఆర్డినేటర్ రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. అనంత అంటే అభివృద్ధి అభివృద్ధి అంటే అనంత అన్న రీతిలో అనంతపురం నగరం నేడు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సారధ్యంతో రూ.800 కోట్లతో నగరాభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పోరేషన్ ఛైర్మన్‌లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కేటాయించిన లక్ష్యాలను బ్యాంకర్లు త్వరితగతిన చేరుకోవాలి

మొదటిపేజీ తరువాయి... గొర్రెలు, మేకలు, కోళ్ళు, మందుల పెంపకం యూనిట్ల స్థాపనకు సబ్సిడీ పథకాన్ని ప్రారంభించిందని, పశువుల యూనిట్లను స్థాపించడంలో పెద్ద సంఖ్యలో రైతులను ప్రోత్సహించడానికి బ్యాంకర్లు విరివిగా ఆర్థిక సహాయం చేయాలన్నారు. పాడిరైతులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు విరివిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం నాబార్డ్ ఆధ్వర్యంలో పొటెన్షియల్ క్రెడిట్ ప్లాన్ అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ పూర్ణిమ, నాబార్డ్ డిడిఎం అనూరాధ, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రతినిధి రవీంద్రారెడ్డి, ఎల్‌డిఎం ఎవి రమణకుమార్, వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఏపిడి నరసయ్య, మెప్మా పిడి విజయలక్ష్మి, పశుసంవర్ధకశాఖ జెడి శుభదాస్, పరిశ్రమ శాఖ జిఎం చాంద్‌బాషా, చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ప్రసాద్‌రావు, డిక్కీ మరియు ఫిక్కీ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వివిధ బ్యాంకుల బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం చేకూరుతుంది

మొదటిపేజీ తరువాయి... మాట్లాడుతూ, హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించారని, చిన్నపెద్ద తేడా లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, అంతేకాకుండా ఒక పనికోసం అందరూ కలసి శ్రమించే తత్వం అలవడుతుందన్నారు. దీనివల్ల సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతందని, సమిష్టిగా సమన్వయంతో పని చేస్తే ఎలాంటి సవాళ్ళనైనా సులువుగా ఎదుర్కొన్నవచ్చని ఎస్పి తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ దేహధారుధ్యం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, వచ్చే స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్‌కు మరింత ఆరోగ్యంతో పాల్గొనేలా సిద్ధం కావాలన్నారు. నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని, ఇదే ఉత్సాహంతో 2024 సంవత్సరంలో మరింత ముందుకెళ్లాలన్నారు. 50 విభాగాల్లో స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్‌లో విజేతలుగా నిలిచిన వారు మెడల్స్, సర్టిఫికెట్లు, షీల్డ్‌లను డిఐజి, ఎస్పి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్.విష్ణు, ఎఆర్‌డిఎస్పి జడ్.విజయ్‌కుమార్, డిఎస్పిలు వాసుదేవన్, శ్రీనివాసులు, శ్రీలత, హుస్సేన్‌పీరా, కంజక్షన్ ఎస్‌బి సిఐ రవీం ద్రారెడ్డి, ఎఆర్ ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న విద్యాదీవెన విద్యార్థులకు వరం

మొదటిపేజీ తరువాయి... జరుగుతోందని, క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం ఆయన వెంటనే చెల్లించడం జరుగు తోందన్నారు. ప్రభుత్వం అందించిన ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారన్నారు. అనంతరం విద్యార్థులకు 24.23 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా పరిష త్‌ఛైర్ పర్సన్, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్, తదితరులు పంపిణీ చేశారు. జగనన్న విద్యా దీవెన పథకం లబ్దిదారుడు రాళ్లపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ తాను అనంతపురం సివిల్ ఇంజనీరింగ్ సెకండియర్, జెఎన్‌టియులో రెండవ సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్నానన్నాడు. అదేవిధంగా జెఎన్‌టి యులో బిటెక్ సెకండియర్, మెకానికల్ ఇంజనీరింగ్ చేస్తున్నానన్నాడు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయం ఉన్నత చదువులకు ఎంతో ఉపయోగపడుతోందని, మా నాన్న రైతు, ఎంతో కష్టపడి మమ్ములను చదివిస్తున్నాడని, ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన పథకం కింద పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తూ ఎంతగానో ఆదుకుంటోంద న్నారు. మా నాన్నకు రైతు భరోసా వచ్చిందని, తనకు మొదటి సంవత్సరం జగనన్న విద్యాదీవెన పథకం కింద లబ్ది కలిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు.

## సామాజిక న్యాయ నినాదాన్ని అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌దే

**- పేదల తలరాతలు మార్చేలా సీఎం జగన్ సంక్షేమ పాలన - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో సామాజిక న్యాయ నినాదాన్ని అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలో శుక్రవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర వేలాది మంది జన సంద్రోహం మధ్య నగరంలోని పాతూరు చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మంత్రి పేర్ని నాని, ఎ మ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు, మంత్రి ఉషాశ్రీ చరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ కోరుకున్న సామాజిక సాధికారతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణలో అమలు చేస్తున్నారని కొనియాడారు. పేదల బ్రతుకులు మార్చ డమే లక్ష్యంగా విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొ చ్చారన్నారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేలా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. పేదలందరికీ ఇళ్ల కలను సాకారం చేస్తూ ఇంటి స్థలాన్ని ఒక్క అనంత పురం నగరంలోనే 25వేలకుపైగా అందించారన్నారు. నేడు రాష్ట్రంలో 70శాతం బడుగు బలహీన వర్గాలకు, పేదలకు సంక్షేమ పథకాల లబ్ది అందిందన్నారు. ఒక్క అనంతపురం నగరంలోనే 2వేల కోట్లు సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రతి వర్గానికి ఆర్థిక లబ్ది చేకూరుతోందన్నారు. అనంతపురంనగరంలో రూ.800 కోట్లతో రోడ్లు, కాలువలు నిర్మించడం జరిగిందన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తున్న ముఖ్యమంత్రికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత



బస్సుపై సభకు వస్తున్న నేతలు

## వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం నాదే...!!

**- ప్రజలను నిలువనా మోసం చేసింది తెదేపా ప్రభుత్వమే..**

**- మండల కార్యకర్తల సమావేశంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

ఆత్మకూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రజలకు నెరవేరని హామీలతో 2014లో అధికారంలోకి వచ్చిన తెదేపా ప్రభుత్వం ప్రజలను నమ్మించి నిలువునా మోసం చేసిందని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయితీ కార్యలయం వద్ద నిర్వహించిన వైకాపా కార్యకర్తలు, కన్వీనర్లు,నాయకులతో,గృహ సారథులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం జనవరి 1 తేదిన పెంచిన ఫింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పండుగులా నిర్వహించాలని నాయకులకు తెలియజేశారు.ప్రజలను తెలుగుదేశం పార్టీ మోసం చేసిందని,వైకాపా ప్రభుత్వం తెదేపా జెండాలు మోసిన వారికి కూడా ఇల్లు కట్టించామని,ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమా పథ కాలును కూడా అందించి వారి అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం పాటుపడ్డుతుందని పేర్కొన్నారు. 20 ఎకరాలు ఉన్న పరిటాల కుటుంబం ఈరోజుకు రెండు వేల ఎకరాలు,కోట్లుకు పడగలెత్తిందని మండిపడ్డారు. పరిటాల కుటుంబం లాగా ప్రకాష్‌రెడ్డి అక్రమంగా సంపాదించలేను,ఆ సొమ్మును ప్రజలకు,కార్యకర్తలకు పంచ లేను,నిజాయితీగా ఉండి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అందు బాటులో ఉంటాన్నారు.

రాబోవు ఎన్నికల్లో రాప్తాడులో 30 వేలుకు పైగా మెజార్టీతో గెలిచి తీరుతామ న్నారు. జనవరి 1 తేది నుంచి 3 వేలుకు పింఛన్ పెంచు తున్నామని,ఈ కార్యక్ర మాన్ని ప్రతి గ్రామంలో పండుగలా నిర్వహిద్దాం,ప్రతి ఒక్కరూ భాగస్వాం కావాలని కార్యకర్తల కు,నాయకులకు పిలుపు నిచ్చారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాప్తాడు నియోజక వర్గం వ్యాప్తంగా 17 వేల ఇల్లు మంజూరు చేశామని, వెయ్యి కోట్లు



కార్యకర్తల సమావేశంలో మాట్లాతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న వైకాపా నాయకులు,కార్యకర్తలు

ఇల్లు నిర్మించుటకు ఖర్చు చేశామన్నారు. రైతుల అభివృద్ధి కోసం సొం త ఖర్చులతో ఉచిత బోర్లు వేయిం చామన్నారు. కరోనా సమయంలో ప్రజల ప్రాణాలు కాపాడుకోసం రెండు కోట్లుతో ఆక్సిజన్ సిలిండర్లు అందించా మని, కూరగాయాలు ప్రజలకు అందించామన్నారు.కరోనా సమయంలో పరిటాల సునీత ప్రజలకు కనబడ లేదని మండిపడ్డారు.నెల రోజుల్లో తగరకుంట రోడ్డు పూర్తి చేస్తామన్నారు. ఇంటింకి కొళ్ళాయిలో భాగంగా పీఏబీఆర్ నుంచి 36 కోట్లుతో 21 కిలో మీటర్ల పైపు లైను పనులు జనవరిలో ప్రారంభిస్తా మన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుంటే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతా యని,రాప్తాడు లో మళ్లీ ప్రశాంతమైన వాతా వర ణం ఉండాలంటే వైఎస్ఆర్ సీపీ జెండా ఎగరాలని,ఖచ్చితంగా నేనే మళ్లీ ఎమ్మెల్యే గెలుస్తానని ప్రకాష్‌రెడ్డి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపిపి హేమలత,వైఎస్ ఎంపిపి విజయకుమార్, మండల యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి,వైఎస్ఆర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి. పార్వతమ్మ, ఫణీరెడ్డి, వాసుదేవారెడ్డి,ఆవుల కొండారెడ్డి,లక్ష్మి నారాయణరెడ్డి,మండల నాయ కులు,కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు టీడీపీని అధికారంలోకి తీసుకొస్తాయి - మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ పథకాలే ఎన్నికల్లో మనకు విజయాలు చేకూరుస్తాయని మాజీ మంత్రి పరిటాల సీునత పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ మం డల తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో రాప్తాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలన్నారు. రిజిస్ట్రే షన్ల ప్రక్రియ ప్రారంభించినప్పటి నుంచి గత వారం వరకు సుమారు 50 శాతం జరిగిందని, గత వారం నుంచి నెమ్మదించిందన్నారు. ఇప్పటి నుంచి నాయకులు ఇంకను రిజిస్టర్ చేయకుండా మిగిలి పోయిన ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోలో పథకాలను వివరించి, ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్లు చేయించాలని ఆదేశించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె సూచించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలు మనకు అస్త్రం లాంటి వని, దీనిని మనం సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఇప్పటికే ఎక్కడ ప్రజల్ని కదిలించినా ఈ పథకాలు గురించి చెబుతున్నారని, అలాంటప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించడం చాలా సులువుగా మారిందన్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు, నిరుద్యోగులు మన పథకాలపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఆయా వర్గాల ద్వా రా రిజిస్ట్రే షన్లు చేయించాలన్నారు. ఎన్నికలు ఇక ఎన్నో రోజులు లేవని, నాయకులు దీనిని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఇప్పటికే తాను కాలనీలు, గ్రామాలలో పర్యటించానని పథ కాలపై మంచి స్పందన వచ్చిందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

## అనంతపురం ఎమ్మెల్యేగా అనంతను మరోమారు గెలిపించండి

**- బస్సు యాత్రలో నేతల పిలుపు**

అనంతపురం సిటీ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

అనంత నగర అభివృద్ధి కోసం తపిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మరోమారు నగర ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీ మంత్రి పేర్ని నాని ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. నగరంలోని ఓల్డ్ టౌన్ చెన్నకేశవస్వామి దేవాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో వారు మాట్లాడుతూ.. అనం తపురం నగరంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రలో అడుగడుగునా నగర ప్రజల అభిమానం, ప్రేమ కనిపించాయన్నారు. అడుగడుగునా పూల వర్షం కురిపించారని, వారందరిలో ఎమ్మెల్యే అనంత పట్ల ఉన్న ఆదరణ కనిపించిందన్నారు. అభివృద్ధి కోసం తపిస్తూ నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి కనిపించేలా కృషి చేసిన ఎమ్మెల్యే అనంత పట్ల నగర ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎంతో కనిపించిందనా న్నరు. నగరాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించుకుని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నినాదం వైనాట్ 175లో అనంతపురం ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు మంత్రిని గజమాలతో సన్మానించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆకట్టుకున్న సాంస్కృతికార్యక్రమాలు



నృత్యం చేస్తున్న డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి







జిల్లా పోలీస్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యాలు

పుట్టపర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్ కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి, జెసి అభిషేక్‌కుమార్, ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటలు, నృత్యాలు, పౌరణిక, భరతనాట్యం వంటి కార్యక్ర మాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వీటితో పాటు ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయగా ఇందులో ఉత్తేజ పరిచే పాటలు, డ్యాన్సులు హోరెత్తించాయి. ఈ కల్చరల్ ప్రోగ్రామ్‌లో పోలీస్ అధికారులకు చెందిన కుటుంబాల వారు, అధికారులు డ్యాన్సులు, పాటలతో హోరెత్తించడంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆనందోత్సాహల మధ్య వేడుకల్లో మమేకమయ్యారు.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వం విద్యాభివృద్ధికై అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరు ణ్‌బాబు సూచించారు. శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా బీమవరం బహి రంగ సభ నుండి శుక్రవారం జగనన్న విద్యా దీవెన పథకం క్రింద జులై, సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి సంబందించి మొత్తాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల సంయుక్త ఖాతాల్లోకి జమచేసే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసాదరం ద్వారా పుట్టపర్తి వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా వ్యవసాయసలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్మన్ లక్ష్మీనరసమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి శివరంగ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రామ్, ఎస్‌డబ్ల్యూ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలన్న ఆలోచనతో ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతిదీవెన లాంటి పథకాలు అమలు చేస్తు న్నద న్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సహకాలను తల్లిదండ్రుల కలలు సాకారం చేస్తూ ఉజ్వల భవిష్య త్తు పొందాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జగనన్నవిద్యాదీవెన పథకం క్రింద జులై సెప్టెంబర్-2023 త్రైమాసికానికి సంబంధించి 29,491 మంది విద్యార్థులకు రూ.20 కోట్ల 72 వేల, 592ల మేగా చెక్‌ను కలెక్టర్ అంజదేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యక్ష ప్రసారం తిలకిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు



మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు